ఓటెత్తిన చైతన్యం

భానుడు భయపెంచినా... ఈవీఎంలు మొరాయించినా... ఓటర్లు తమ హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద సోమవారం ఉదయం 7 గంటల నుంచే బారులు తీరారు. మండే ఎండను సైతం లెక్క చేయకుండా క్యూలైన్లలో నిరీక్షించారు. వృద్ధులు, మహిళలు ఉత్సాహంగా తరలి వచ్చి ఓట్లేశారు. ఓటు అనే ఆయుధంతో తమ తీర్పును ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సాంకేతిక కారణాలతో కొన్ని కేంద్రాల్లో రాత్రి పది గంటల వరకూ పోలింగ్ కొనసాగింది. సాయంత్రం 6 గంటల వరకూ క్యూలో నిల్చున్న వారంతా ఓటేసేందుకు అధికారులు అనుమతించారు. అక్కడక్కడా టీడీపీ నాయకుల హడావిడి మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. – తగరపువలస

73.90%
2019లో పోలింగ్

71.14%
2024లో పోలింగ్
(రాత్రి 10 గంటల వరకు..)

- విశాఖపట్నం జిల్లాలో భీమిలిలో భారీగా పోలింగ్
- ఉదయం కొన్నిచోట్ల ఈవీఎంల మొరాయింపు
- దీంతో మందకొడిగా పోలింగ్ ప్రారంభం
- రాత్రి 10 వరకు కొనసాగిన ఓటింగ్
- టీడీపీ నాయకుల ఓవరాక్షన్ మినహా అంతా ప్రశాంతం


యాత కుమ్మరిపాలెంలో ఓటు వేసేందుకు ఎండలో నిరీక్షిస్తున్న ఓటర్లు


కె.నగరపాలెం పోలింగ్ బూత్‌లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎస్పీ గౌతమి శాలిని

పోలింగ్ కొనసాగిందిలా.. (శాతాల్లో)

ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య	7.91
ఉదయం 9 నుంచి 11 గంటల మధ్య	21.8
ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ	32.61
మధ్యాహ్నం 1 గంట నుంచి 3 వరకూ	48.98
మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ	60.67
సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ ముగిసే సరికి	71.14

• సంకల్ప బలంతో తీర్పు


నగరంపాలెంలో వృద్ధురాలిని ఓటింగ్‌కు తీసుకొస్తున్న స్థానికులు


ఓటేసేందుకు నగరంపాలెంలో కుటుంబ సభ్యుల సాయంతో వస్తున్న వృద్ధుడు


ఓటు వేయడానికి చిన్నారితో తల్లి


రెడ్డిపల్లిలో వృద్ధురాలిని తీసుకెళ్తున్న బంధువు


మారికవలసలో వీల్‌చైర్‌లో వృద్ధురాలిని తీసుకొస్తున్న పోలింగ్ సిబ్బంది


భీమిలిలో దివ్యాంగుడిని ఓటు వేయడానికి తీసుకొస్తున్న వ్యక్తి


భీమిలిలో ఓటు హక్కు వినియోగించుకున్న కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక


మల్లయ్యపాలెంలో మండుటెండలో అవస్థలు పడుతున్న ఓటర్లు


ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో చిల్లపేట, జీరుపేట వాసులు


తాళ్లవలసలో క్యూలైన్లు పెట్టకపోవడంతో తోసుకుంటూ వెళ్తున్న మహిళా ఓటర్లు


సాయంత్రం 6 గంటల తర్వాత కూడా మల్లయ్యపాలెంలో బారులు తీరిన ఓటర్లు


భీమిలిలోని ఎగువపేట పోలింగ్ బూత్ వద్ద బారులు తీరిన ఓటర్లు


పద్మనాభం మండలం రెడ్డిపల్లి పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు


మారికవలస ఆర్‌జీకే కాలనీలో ఉదయం 9 గంటలకే బారులు తీరిన ఓటర్లు


యాత కుమ్మరిపాలెంలో ఎండలో ఓటర్లు


చిల్లపేటలో ఓటర్లకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


తాళ్లవలస వద్ద క్యూలో ఓటర్లు


ఎండాడ వద్ద ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


పద్మనాభం మండలం పాట్నూరు పోలింగ్ స్టేషన్ వద్ద ఎండలో బారులు తీరిన ఓటర్లు

పేట్రేగిపోయిన టీడీపీ నాయకులు

తగరపువలస : సాధారణ ఎన్నికల పోలింగ్ వేళ టీడీపీ నాయకులు పోలింగ్ బూత్‌ల వద్ద సోమవారం పేట్రేగిపోయారు. జీవీఎంసీ భీమిలి జోన్ 1, 2 వార్డుల పరిధిలోని బంగ్లామెట్ట, సంతపేట రెడ్డివీధి, అంబేడ్కర్ ప్రాథమిక పాఠశాల, అంబేడ్కర్ హైస్కూల్, చిట్టివలస హైస్కూల్, వలందపేట, సంగివలస, నమ్మివానిపేట, యాత కుమ్మరిపాలెం, పాత మూలకుద్దు వద్ద ఓటర్లతో క్యూలైన్లలో కలిసిపోయి డబ్బులు పంపిణీ చేశారు. ఓటర్లు పోలింగ్ బూత్ నుంచి బయటకు వచ్చినా వీరు మాత్రం లోపల గంటల తరబడి తిష్ట వేసినా పోలీసులు, పోలింగ్ సిబ్బంది అభ్యంతరం చెప్పలేదు. సత్యనారాయణపేటలోని ఓటర్లకు టీడీపీ నాయకులు ఇళ్లకు వెళ్లి ఓటుకు రూ.2 వేల వంతున పంపిణీ చేసి మరీ ప్రచారం నిర్వహించారు. బంగ్లామెట్ట దుర్గాలమ్మ ఆలయం వద్ద అక్కడి టీడీపీ నాయకులు సూపర్ సిక్స్ పథకాల ఫ్లెక్సీలను ప్రదర్శించి ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారు. అయినప్పటికీ పోలీసులు వీరికి అభ్యంతరం తెలియజేయలేదు.

6 : 30 గంటల తర్వాతా అనుమతితో వాగ్వాదం

తగరపువలస : జీవీఎంసీ రెండో వార్డు సంగివలస పోలింగ్ బూత్‌లో సాయంత్రం 6 గంటల తర్వాత వచ్చిన ఓటర్లను అనుమతించే విషయంలో టీడీపీ నాయకులకు, వైఎస్సార్ సీపీ శ్రేణులకు మధ్య వాగ్వాదం జరిగింది. సాయంత్రం 6.30 గంటలకు నలుగురు దివీస్ ఉద్యోగులు ధీమాగా రావడంతో వారిని పోలింగ్ కేంద్రంలోకి అధికారులు, ఎన్నికల సిబ్బంది అనుమతించారు. ఆ సమయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసినా టీడీపీ నాయకుల ప్రోద్బలంతో వారిని లోపలికి అనుమతించడం వివాదాస్పదమైంది. దీనిపై భీమిలి ఆర్డీవోకు ఫిర్యాదు చేయనున్నట్టు వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

అడుగడుగునా టీడీపీ కవ్వింపు

మధురవాడ : మధురవాడ, నగరంపాలెం టీడీపీ నాయకులు అడుగడుగునా కవ్వింపు చర్యలకు పాల్పడుతూ గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించారు. ఇదేంటని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రశ్నిస్తే... వారిపైనే పోలీసులు దాడికి ప్రయత్నించడం గమనార్హం. జీవీఎంసీ 5వ వార్డు టీడీపీ అధ్యక్షుడు నాగోతి సత్యనారాయణ నగరంపాలెం తుఫాను రక్షిత భవనంలో ఏర్పాటు చేసిన 328, 329 పోలింగ్ బూత్‌లలో రెండు ఓట్లు వేశారంటూ వైఎస్సార్ సీపీ నాయకులు ఫిర్యాదు చేసినా ఎన్నికల సంఘం అధికారులు పట్టించుకోలేదు. మారికవలస ఆర్‌జీకే కాలనీలో టీడీపీ నాయకులు సైకిల్ గుర్తుతో పోలింగ్ స్లిప్‌లు పంపిణీ చేశారు. మరోవైపు సాయంత్రం 6 గంటల తర్వాత చంద్రంపాలెం పోలింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు గంటా యత్నించగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు అడ్డగించడంతో చేసేది లేక వెనుదిరిగారు.

స్వచ్ఛందంగా తరలివచ్చి... విజ్ఞతతో ఓటేసి...

ప్రశాంతంగా నియోజకవర్గంలో పోలింగ్


భీమిలి సీబీఎం పాఠశాల వద్ద ఓటర్లు


సాయంత్రం 6 గంటల తర్వాత తాళ్లవలస పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లు


మంగమారిపేట వద్ద క్యూలో మహిళా ఓటర్లు

తగరపువలస : సోమవారం జరిగిన సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా భీమిలి ఓటర్లు విజ్ఞతతో వ్యవహరించారు. ఎండా కాలం కావడంతో ఉదయం నుంచే తమ బాధ్యతగా ఓటు వేయడానికి పోలింగ్ స్టేషన్లకు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఏ పోలింగ్ బూత్ చూసినా ఓటర్లతో నిండిపోయింది. ఉదయం 11 గంటల వరకు ఓటర్ల తాకిడి అధికంగా వుండగా తర్వాత తగ్గి మరలా మధ్యాహ్నం 2 గంటల నుంచి పుంజుకుంది. దీంతో పోలింగ్ సమయం ముగిసినప్పటికీ సాయంత్రం 6 గంటల తర్వాత కూడా చాలా వరకు పోలింగ్ బూత్‌ల వద్ద వందల సంఖ్యలో ఓటర్లు మిగిలిపోయారు. దీంతో వారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్ నిర్వహించారు. రాత్రి 10 గంటల వరకు కొన్ని బూత్‌లలో ఓటింగ్ జరిగింది.

నిశ్శబ్దంగా మహిళల ఓటింగ్

మధురవాడ : జీవీఎంసీ జోన్ – 2 కేంద్రం మధురవాడ పరిసర ప్రాంతాల్లో ఓటు వేయడానికి ఓటర్లు అధిక సంఖ్యలో బారులు తీరారు. ఉదయం 7 గంటల నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు వృద్ధులు, మహిళలు భారీగా తరలివచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద మల్లయ్యపాలెం, నగరంపాలెం తదితర చోట్ల టెంట్‌లు లేక ఓటర్లు ఎండలోనే బారులు తీరాలు. మల్లయ్యపాలెంలో ఓటర్లు ఆగ్రహం వ్యక్తం చేయడంతో... అధికార యంత్రాంగం టెంట్‌లు ఏర్పాటు చేయకపోతే తామే ఏర్పాటు చేస్తామంటూ వైఎస్సార్‌సీపీ నాయకులు కుడితి రామారావు తదితరులు ముందుకు రావడంతో అధికారులే స్పందించి టెంట్‌లు ఏర్పాటు చేశారు. మొత్తంగా మధురవాడలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మహిళా ఓటర్లు నిశ్శబ్దంగా కేంద్రాలకు వచ్చి ఓట్లు వేసి వెళ్లిపోయారు. ఆ ఓటింగ్ చూసిన ప్రతిపక్ష నాయకులు కలవరపడుతున్నారు. మధ్యాహ్నం వరకు బీరాలు పలికినా సాయంత్రమయ్యేసరికి టీడీపీ నాయకులు చల్లబడిపోయారు. జీవీఎంసీ 5వ వార్డు గణేష్‌నగర్, స్వతంత్రనగర్, యండాడ లా కళాశాల వద్ద గ్రీన్ డేల్ స్కూలు తదితర చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ చాలా నెమ్మదిగా సాగింది. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చంద్రంపాలెం హైస్కూల్, స్వతంత్రనగర్ పరిసర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

పోలింగ్ బూత్‌లు పరిశీలించిన ఎస్పీ

కొమ్మాది : తీర ప్రాంతంలోని ఉప్పాడ, నిడిగట్టు, ఎండాడ, కాపులుప్పాడ, సాగర్‌నగర్, వాడపాలెం ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కాపులుప్పాడ, నగరపాలెం పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలు ఉదయం కాసేపు మొరాయించాయి. జీవీఎంసీ 4వ వార్డు కె.నగరపాలెం పోలింగ్ బూత్‌ను సాయంత్రం ఎస్పీ గౌతమి శాలిని పరిశీలించారు. ఇక్కడ ఓటింగ్ నెమ్మదిగా జరగడంతో మహిళలు భారీగా క్యూలో నిల్చోవడం గమనించిన ఆమె వేగంగా ఓటింగ్ పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

భీమునిపట్నం : జీవీఎంసీ 3వ వార్డు పరిధిలోని భీమిలిలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఇక్కడ మొత్తం 14 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. 187వ నంబరు బూత్‌లో ఓ గంట సమయంపాటు ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా జరిగింది. అలాగే కుమ్మరిపాలెం వద్ద సాయంత్రం ఆరు గంటల తర్వాత కూడా ఓటింగ్ జరిగింది.


రాజుల తాళ్లవలసలో ఎండలో ఓటర్లు

రాత్రి 10 గంటల వరకూ పోలింగ్

మధురవాడ : జీవీఎంసీ 5వ వార్డు పరదేశిపాలెం 242వ బూత్‌లో రాత్రి 10 గంటలు దాటిన తర్వాత కూడా పోలింగ్ కొనసాగింది. ఎండ వేడికి తాళలేక అత్యధికులు సాయంత్రం ఓటు హక్కు వినియోగించుకోవడానికి విశేషంగా తరలివచ్చారు. అలా అందరూ ఒకేసారి రావడంతో సాయంత్రం 6 గంటల లోపు పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న వారికి టోకెన్ ఇచ్చి క్యూలో కొనసాగించారు. వారంతా ఓట్లు వేయడం పూర్తయ్యేసరికి రాత్రి 10 గంటలు దాటింది.

పద్మనాభం : మండలంలోని పలు కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ ఉదయం నుంచి సాయంత్రం వరకు మందకొడిగా సాగింది. ఫలితంగా రాత్రి 9 : 30 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. రెడ్డిపల్లి, పాట్నూరు, చిన్నాపురం, మద్ది, బి.ఆర్.తాళ్లవలస, ఐనాడ, కృష్ణాపురం పోలింగ్ కేంద్రాల వద్ద రాత్రి తొమ్మిది తర్వాత కూడా పోలింగ్ కొనసాగింది. సాయంత్రం ఆరున్నర గంటలకు ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో క్యూలో ఉన్న ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా ఓటర్లు పోలింగ్ స్టేషన్ల వద్ద క్యూ కట్టారు. ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి రెడ్డిపల్లిలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.


పరదేశిపాలెం పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు రాత్రి 9 గంటల సమయంలో నిరీక్షిస్తున్న ఓటర్లు

రెండూ ఎంపీ అభ్యర్థి ఈవీఎంలే..!

తగరపువలస : సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా సోమవారం పలుచోట్ల ఎన్నికల సంఘం లోపాలు బయటపడ్డాయి. చిట్టివలస జెడ్పీ బాలికల హైస్కూల్‌లోని 155వ నంబర్ బూత్‌లో ఎన్నికల సిబ్బంది తీసుకొచ్చిన రెండు ఈవీఎంలు ఎంపీ అభ్యర్థివి కావడంతో ఇక్కడ పోలింగ్ 80 నిమిషాలపాటు ఆలస్యమైంది. కొద్దిసేపటి తర్వాత ఎమ్మెల్యే అభ్యర్థి ఈవీఎం తీసుకొచ్చినా అది మొరాయించడంతో అప్పటికే క్యూలైన్లలో ఉన్న ఓటర్లు అసహనానికి గురయ్యారు. బ్రేక్‌ఫాస్ట్ చేయకుండా వచ్చిన వారిలో మధుమేహ బాధితులు ఉండటంతో ఆరోగ్య సమస్యలు తలెత్తి ఇబ్బంది పడ్డారు. పోలింగ్ ప్రారంభమైన తర్వాత విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఓటర్లకు చీకటి గదిలో తాము ఎవరికి ఓటు వేస్తున్నామో తెలియక అయోమయానికి గురయ్యారు. ఇలాగే పలుచోట్ల ఈవీఎంలు మొరాయించాయి.


ఉదయం 8.20 గంటల వరకు పోలింగ్ ప్రారంభం కాని చిట్టివలస 155వ నంబరు బూత్

మండుటెండలో విలవిల్లాడుతూ...

తగరపువలస : ఎండ దెబ్బకు ఓటర్లు విలవిల్లాడారు. సోమవారం పలుచోట్ల జరిగిన పోలింగ్‌కు ఓటర్లు ఉదయం 6 గంటల నుంచే బారులు తీరారు. చాలా చోట్ల ఓటర్లకు వసతులు కరువయ్యాయి. వెయ్యి ఓటర్లు మించినచోట కూడా ఒక టెంట్ మాత్రమే వేయడంతో ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు ఎండకు తాళలేకపోయి తీవ్ర అసహనానికి గురయ్యారు. వృద్ధులు ఎండ వేడిమిని తట్టుకోలేక తిరిగి ఇంటి ముఖం పట్టారు. వందల సంఖ్యలో పోలింగ్ బూత్‌కు ఓటర్లు తరలి వచ్చినచోట నిర్వాహకులు కుర్చీలు కూడా వేయకపోవడంతో చెట్లు ఉన్నచోట కొందరు సేదతీరగా మిగిలిన వారు తీవ్ర ఉక్కపోతకు గురయ్యారు. తాళ్లవలస ఎస్సీ కాలనీలో ఒకేసారి ఓటర్లంతా పోటెత్తడంతో మహిళా ఓటర్లు ఉన్నచోట తోపులాట జరిగింది. నిర్వాహకులకు ముందు చూపు లేకపోవడంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.


తాళ్లవలస ఎస్సీ కాలనీ పాఠశాల వద్ద ఎండలో నిరీక్షిస్తున్న ఓటర్లు

తొలిసారి ఓటు హక్కుతో సందడి


పీఎం పాలెంలోని పోలింగ్ బూత్ వద్ద ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

పీఎం పాలెం : సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్థానికులు ఉత్సాహం చూపారు. జీవీఎంసీ ఆరో వార్డులోని పీఎం పాలెంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌ల వద్ద బారులు తీరారు. ముఖ్యంగా తొలిసారి ఓటేసిన యువతరం సంతోషం వ్యక్తం చేశారు.

చాలా సంతోషంగా ఉంది



జీవితంలో మొదటిసారిగా పోలింగ్ బూత్‌లోకి ప్రవేశించి ఓటు వేయడం చాలా సంతోషంగా ఉంది. చూపుడు వేలుకు పెట్టిన సిరా చుక్క బాగుంది. భవిష్యత్‌లో జరిగే అన్ని ఎన్నికల్లోనూ అతి పవిత్రమైన ఓటు హక్కు వినియోగించుకుంటాను. ఈ ఓటు హక్కు ద్వారా చాలా ఎత్తుకు ఎదిగినట్లు అనిపిస్తోంది.

– కె.హర్షవర్ధిని, పీఎం పాలెం

జీవితంలో మరిచిపోలేని ఘట్టం



ఈ ఎన్నికల్లో మొదటి సారిగా ఓటు హక్కు వినియోగించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ ఘట్టాన్ని నా జీవితాంతం గుర్తుంచుకుంటాను. అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చైతన్యవంతులను చేస్తాను. నా బాధ్యత పెరిగిందని భావిస్తున్నా. భవిష్యత్‌లో ఉత్సాహంగా అన్ని ఎన్నికల్లోనూ ఓటు వేస్తాను.

– ఎన్.కీర్తి, భగవాన్ దాస్ కాలనీ